# ఆశించిన ప్రగతి సాధించాలి

- ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి
- నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం
- ధాన్యం సేకరణలో భేష్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగిరం చేయాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ
- నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాలో వివిధ పథకాల అమలుపై సమీక్ష
- హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజనర్సింహ

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మే 30 ప్రభాతవార్త:** జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాలలో వ్యవసాయ కార్యచరణ, వడ్ల కొనుగోలు, అంటువ్యాధులు, భూభారత్ రెవెన్యూ సదస్సులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల అమలుపై ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,సంబంధిత శాఖల అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా జిల్లాల శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుద్ రెడ్డి, జి.మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, డా. చిట్టెం పర్ణికారెడ్డి, పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబే దుల్లా కొత్వాల్, కలెక్టర్లు విజయేందిర బోయి, సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందేలా చేయడం అధికారుల బాధ్యత అన్నారు.

తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టం ప్రకారం పైలెట్ మండలంలో వచ్చిన దరఖాస్తులు భూ భారతి పోర్టల్‌ద్వారా పరిష్కారం చేయాలన్నారు.మహబూబ్ నగర్, నారాయణ పేట జిల్లాల్లో వానాకాలం సీజన్ కు పంటల సాగు ప్రణాళిక,విత్తనాలు,ఎరువుల లభ్యతపై ఆయన సమీక్షించారు. జిల్లా కలెక్టర్‌లు, పౌర సరఫరా శాఖ అధికారులు జిల్లాలో విత్తనాలు,ఎరువులు లభ్యత, పంట నష్టం జరిగిన వివరాలు,నష్ట పరిహారం వచ్చిన వివరాలను మంత్రులకు వివరించారు. అప్పట్లో ఇండ్ల స్థలాలు మనమే ఇచ్చామని, ఇప్పుడు కూడా మనమే ఇస్తున్నామని మంత్రి రాజనర్సింహ స్పష్టం చేశారు. అయితే మంజూరైన ఇండ్ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారమే ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఎక్కువ విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకుంటే యజమాని బాధ్యతే అన్నారు. బేస్ మెంట్ , లెంటల్ లెవెల్‌లలో ఎన్ని ఇండ్లు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అయితే జిల్లా శాసన సభ్యులు కోరినట్లు గ్రామ సభల్లో ప్రకటించిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్లు మంజూరు చేసే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన చెప్పారు. జిల్లాలో దేవాదాయ, వక్ఫ్, శిఖం, అసైన్డ్ భూములు ఎన్ని ఉన్నాయన్నే వివరాలను కలెక్టర్లు అందుబాటులో ఉంచాలని మంత్రి తెలిపారు. అలాగే రాజీవ్ యువ వికాసం గురించి రెండు రోజుల్లో జరిగే క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గతేడాది వ్యాధుల నియంత్రణకు తీసుకున్న చర్యలు, ప్రస్తుతం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త లపై ముందస్తు కార్యాచరణను సిద్ధం చేయాలని మంత్రి వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గతేడాది మహబూబ్‌నగర్ జిల్లాలో డెంగ్యూ కేసులు అధికంగా నమోదు అయ్యాయని, ఈ సారి అలా జరగకుండా ముందస్తుగానే వార్డుల వారీగా దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తామని కలెక్టర్ విజయేందిర బోయి మంత్రికి తెలిపారు. నారాయణపేట జిల్లాలోనూ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ యంత్రాలు లేవని నారా యణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సీజన్ ఈ సారి ముందే ప్రారంభం అయిందని వైద్య, ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపాలి టీల అధికారులు ముంద స్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను మంత్రి వివరించారు. జూన్ మొదటి,లేదా రెండో వారంలో వైద్య ఆరోగ్యశాఖపై నారాయణపేట, మహబూబ్‌నగర్‌లలో ప్రత్యేక సమీక్ష చేస్తానని తెలిపారు. కలెక్టర్లు ప్రభుత్వానికి పంపించే రిపోర్ట్‌లను ఆయా జిల్లాల శాసన సభ్యులకు కూడా పంపించాలని మంత్రి సూచించారు. నారాయణపేట నుంచి మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను మహబూబ్ నగర్ నుంచి అంబులెన్స్ డ్రైవర్లు హైదరాబాద్‌లోని వెల్‌నెస్ సెంటర్‌కు తీసుకువెళ్తున్నారని మంత్రి దామోదర రాజనర్సింహకు నారాయణపేట, మక్తల్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. స్పందించిన మంత్రి అంబులెన్స్ డ్రైవర్ల వ్యవహారంపై విచారణ చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్లు, జిల్లా అధికారులు పౌష్టికాహారం, విద్య, ఆరోగ్యం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అంగన్ వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రులను రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలని సూచించారు. వాటితో పాటు జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులను ప్రతీనెల తనిఖీచేసి రిపోర్టు తయారు చేయాలన్నారు. మహబూబ్‌నగర్‌జిల్లా ఆస్పత్రికి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంఆర్‌ఐ త్వరలో ఏర్పాటు చేయిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.అలాగే సిటిస్కాన్ కూడా ఏర్పాటుచేస్తామని, అలాగే జాతీయ రహదారిపై ప్రతి 35కిలో మీటర్లకు ఒకటి చొప్పున ట్రామా సెంటర్, మహబూబ్‌నగర్‌లో రీజియనల్ క్యాన్సర్ సెంటర్‌ను, ఆర్గాన్ రిట్రీవల్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.


సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు

## నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు

**మంత్రి జూపల్లి కృష్ణారావు...**

నకిలీ విత్తనాలను టాస్క్ పోర్స్ టీమ్‌లు తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. మన ప్రభుత్వం వచ్చాకే వరి కి బోనస్ ఇస్తున్నామని, ఆ క్రెడిట్ మన






# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట


ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ప్రభుత్వానికే దక్కాలన్నారు. నారాయణపేట, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంత మంది రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి సిఎంఆర్ బకా యిలు ఉన్నారని జూపల్లి అధికారులను ప్రశ్నించారు. మహబూబ్‌నగర్‌లో 2023,24కు సంబంధించి ఒక మిల్లర్ రూ.3.7కోట్ల బకాయిలు ఉన్నారని, నారాయణపేటలో 10 రైస్ మిల్లర్ల నుంచి 2019,20 నుంచి ఇప్పటిదాకా రూ.53కోట్ల బకాయి ఉన్నారని అధికారులు తెలపగా,వారి నుంచి కలెక్టర్‌లు రికవరీ చేయాలని మంత్రి జూపల్లి


ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలులో తరుగు లేకుండా చూడాలన్నారు. ఈ విషయంపై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల వారీగా ఈ యాసంగిలో ఎంత మంది రైతులతో ఎంత ధాన్యం కొనుగోలు చేశాం, ఎంత మంది రైతులకు బోనస్ వచ్చిందనే వివరాలను,పంట నష్టం ఎంత జరిగింది,నష్ట పరిహారం వచ్చిన వివరాలను, వరి సేకరణ నియోజకవర్గం వారీగా వివరాలు ఎమ్మెల్యేలకు పంపించేలా చూడాలని మంత్రులను కోరారు. అలాగే జిల్లాలలో నకిలీ విత్తనాలపై ఎన్ని కేసులు నమోదు చేశారు.ఎన్ని కేసులు నమోదు చేశారని అడిగి తెలుసుకున్నారు. పైలెట్ మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ? ఎటువంటి భూ సమస్యలు ఉన్నాయి.? భూ భారతి చట్టం


ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ప్రకారం తహశీల్దార్, ఆర్‌డిఓ, అదనపు కలెక్టర్ తమ దగ్గరకు వచ్చిన దరఖాస్తులు నిర్దేశిత సమయంలోగా పరిష్కారం చేయాలన్నారు. ప్రభుత్వ భూములు, అన్యాక్రాంతం భూములు వివరాలు సమాచారం అందించేందుకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్, వాట్సాప్ నెంబర్ ప్రజలకు తెలుపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్లకు సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చైర్మన్‌గా ప్రభుత్వ భూముల పంపిణీకి ఒక అసైన్డ్ కమిటీ ఉండేదని, మళ్ళీ ఆ కమిటీని ఏర్పాటు చేయాలని మంత్రులను కోరారు. కోయిల కొండలో ఉన్న పీహెచ్‌సి ఆస్పత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికా రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. బేస్ మెంట్


ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

వేసుకున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి కోరారు. గండీడ్ మండలంలో బీపీ, షుగర్ మాత్రలను పంపిణీ చేయడం లేదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మంత్రికి ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మోహన్ రావులు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్ విజయేంద్ర బోయి


కలెక్టర్ సిక్త పట్నాయక్

---

## పట్టణ అభివృద్ధికి
# సహకరిద్దాం

- రోడ్డు బాధితులకు తగిన న్యాయం చేస్తాం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మెగారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రోడ్డు విస్తరణకు సహకరించాలని స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి కోరారు.రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వ్యాపార సంస్థల యజమానులతో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి నిర్వహించిన సమావేశానికి వనపర్తి శాసన సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో వ్యాపార సముదాయాలు, ఇల్లు కోల్పోయే ప్రతి ఒక్కరికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా అందరిని ఒప్పించే పని చేస్తామని పేర్కొన్నారు. వనపర్తి పట్టణం నుంచి పెబ్బేరు రహదారి, పానగల్ రహదారి విస్తరణకు సంబంధించి వ్యాపారస్తులను ఇళ్ల యజమానులను ఇబ్బంది పెట్టి రోడ్డు విస్తరణ చేపట్టదలుచుకోలేదని, రోడ్డు విస్తరణను యజమానులను ఒప్పించి తగిన నష్ట పరిహారం ఇచ్చి విస్తరణ చేస్తామన్నారు. పానగల్ రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించడం లేదా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం వంటి సహాయక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి వనపర్తి పెబ్బేరు రోడ్డు విస్తరణ అనేది భావి తరాలకు, వనపర్తి గౌరవాన్ని కాపాడటానికి చాలా ముఖ్యమని అందువల్ల వ్యాపారస్తులు రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. రోడ్డు ఎన్ని ఫీట్లలో ఉండాలి అనేది ఇప్పటికే టౌన్ ప్లానింగ్ ద్వారా రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా ఒకటి రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్‌తో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. కొంత స్థలం కోల్పోతున్న వారికి టిడిఆర్ ఇవ్వడం, పూర్తిగా స్థలం కోల్పోయే వారికి నష్ట పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న వారికి ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం టిడిఆర్ తీసుకోవడం చాలా లాభదాయకమని వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోతున్న యజమానులు వారి వాదనలు, అభ్యర్థనలు తెలిపారు. ముందుగా రోడ్డు మధ్యభాగం ఎక్కడి నుంచి కొలతలు చేస్తారో నిర్ణయించాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ వంద ఫీట్లు కాకుండా 70 నుంచి 80 ఫీట్లకు కుదించాలని కోరారు. వ్యాపారస్తుల తరపున అడ్వకేట్ నిరంజన్ పాషా తమ వాదనలు వినిపించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

- రైతుల సమస్యలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్
- లాభదాయక పంటల సాగుకు కలెక్టర్ సూచనలు
- పత్తి పంట దిగుబడి పై కలెక్టర్ ఆరా
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త:** ముందస్తు నైరుతి రుతుపవనాల రావడంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించడంతో శుక్రవారం నాగర్ కర్నూల్ వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని దేశీ ఇటిక్యాల గ్రామంలో రైతు రమేష్ రెడ్డి తన 5 ఎకరాల పొలంలో కొనసాగుతున్న పత్తి విత్తనాలు నాటుతున్న వ్యవసాయ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుల నుండి పంట దిగుబడి, సాగుకు వినియోగిస్తున్న పత్తి విత్తనాల రకము, విత్తనాలు, మందుల కొనుగోలు ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎకరానికి పండిస్తున్న పంట దిగుబడి లాభదాయకంగా సాగాలంటే వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైన సలహాలు, సూచనలను తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా రైతులకు తమ పంటలను లాభదాయకంగా ఎలా సాగు చేయాలనే వ్యవసాయ మెలకువలను పాటించడంతో పాటు అధికంగా క్రిమిసంహారక మందులు వాడకూడదని వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ లాభదాయకంగా


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాదావత్ సంతోష్

పంట దిగుబడిని సాధించాలని కలెక్టర్ రైతులకు సూచించారు. పత్తి పంటతోపాటు లాభదాయక పంటలు, ఆయిల్ ఫామ్ పంట సాగుతో పాటు హార్టికల్చర్ పంటలను కూడా సాగు చేయాలని, ఆయిల్ ఫామ్, పంటలకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని కొనుగోలు కూడా రైతు పొలం దగ్గరికి వచ్చి చేస్తుందని, దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతు రమేష్ రెడ్డి గత సంవత్సరం పండించిన పత్తి పంట దిగుబడిని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఎకరానికి 10 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, వ్యవసాయ పనులకు అయిన ఖర్చులకు మినహాయిస్తే 50 లాభం వచ్చిందని జిల్లా కలెక్టర్ వివరించారు బిటి రకాలను వినియోగిస్తున్నట్లు రైతు వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, ఏడి పూర్ణచంద్రారెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజు, రైతులు కృష్ణారెడ్డి బాల్రెడ్డి నిరంజన్ తదితరులు ఉన్నారు.

---

# ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్
- మహబూబ్‌నగర్ టీఎస్ యుటిఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా ప్రచార జాత ప్రారంభం

**మహబూబ్‌నగర్, మే 30 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంచుదామని సర్కారు బడిని బలోపేతం చేద్దామని మహబూబ్‌నగర్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార జాతను ఉపాధ్యాయుల శిక్షణ నిర్వహిస్తున్న టిమ్రిస్ పాఠశాల దగ్గర ఏఎమ్ఓ, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయ సంఘంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ ప్రయోజనాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవడం కోసం ఒక ప్రచార యాత్రను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. ఇలాంటి యాత్ర ఏకైక ఉపాధ్యాయ సంఘం టిఎస్ యుటిఎఫ్ మాత్రమే చేపట్టిందని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసుకోవడం కోసం ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు,యువత, ప్రభుత్వం అంతా కలసి ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నదని అన్నారు. మంచి సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే విలువలతో కూడిన విద్య అందుతుందని అన్నారు. ఈ రోజు ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధిస్తున్నారని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం అన్నారు. తల్లిదండ్రులు గమనించి ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించాలని కోరారు. టీఎస్

– మిగతా3లో..



జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఏఎంవో శ్రీనివాస్

---

## జాతీయ రహదారిపై
# ఘోర ప్రమాదం

- ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు
- ప్రమాదంలో తల్లి కూతురు మృతి
- మరో ఇద్దరికి గాయాలు




జాతీయ రహదారిపై ప్రమాదంలో నుజ్జునుజు అయిన కారు (ఇన్‌సెట్లో) మృతిచెందిన శ్రావణి , సాయి చైత్ర చిన్నారి (ఫైల్)

**ఇటిక్యాల, మే 30 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 44 నెంబర్ జాతీయ రహదారి మునగాల గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న శ్రావణి (38 ) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా తీవ్ర గాయాలైన చిన్న కూతురు కర్నూల్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయి చైత్ర (7) గల చిన్నారి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. అలాగే ప్రమాదంలో వెంకట బాబ్జి ఆయన పెద్ద కూతురు లక్ష్మి సహస్రకు గాయాలు తగిలినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ మండలం నిజాంపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్న ఎర్ర వెంకట బాబ్జి ఆయన సతీమణి శ్రావణి ఇద్దరూ కూతుళ్ల సాయి చైత్ర,లక్ష్మి సహస్రలు కలిసి వారి సొంత కారులో టీఎస్ 08 జి 8488 కారులో ఈ నెల 24వ తేదీ మధ్యాహ్న సమయంలో కుటుంబంతో కలిసి విహార యాత్రకు ఊటీకి బయలుదేరారని అనంతరం వారు కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం 3 గంటల అనంతరం తిరిగి సొంత గ్రామం నిజాంపేటకు అదే కారులో హైదరాబాద్ వైపు బయలుదేరి వెళ్తున్నారని శుక్రవారం తెల్లవారుజామున 6గంటల 15 నిమిషాల సమయంలో ఇటిక్యాల మండలం మునగాల శివారు 44 నెంబర్ జాతీయ రహదారికి చేరుకోగా హైదరాబాద్ వైపు వెళ్లే రోడ్డుపై ఏపీ 39 ఓసి 7200 అనేనంబరు గల లారీ ఎలాంటి

– మిగతా3లో..

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు



ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలు అందజేస్తున్న దృశ్యం

**బాలానగర్, మే 30 ప్రభాతవార్త :** బాలానగర్ మండలం బోడజానంపేట గ్రామ పంచాయతీలో శుక్రవారం ఓబి సి సెల్ మండల అధ్యక్షులు పొట్లపల్లి యాదయ్య లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గ్రామాలు అభివృద్ధిపథంలో నడుస్తున్నాయన్నారు. ఇల్లులేని నిరుపేదలు ఎవరు నిరోత్సాహ పడవద్దని, అర్హులందరికీ త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శివకుమార్, సింగల్ విండో వైస్ చైర్మన్ ప్రతాప్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు పర్వత్ రెడ్డి, ఏర్పుల సత్తయ్య, పెంటా రెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, హైమావతి, కాంగ్రెస్ యువత అధ్యక్షులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపండి

**టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య**



ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని ఇంటింటికి తిరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు

**వీపనగండ్ల, మే 30, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం, పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. వీపనగండ్ల మండల కేంద్రంలో శుక్రవారం యుటిఎఫ్‌నాయకులు, ఉపాధ్యాయులు ప్రజల వద్దకు వెళ్లి బడిబాట ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు విద్యారంగంలో భారమైన ఫీజులు వసూలు చేస్తున్నారని మీ, వీటినుంచి విముక్తి పొందాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు .ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, దుస్తులు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మనుగడ సాగించాలంటే స్వచ్ఛందంగా తమపిల్లలను పాఠశాలలో చేర్పించడానికి ప్రతి ఒక్కరి కృషి చేయాలని కోరారు. ఆయా ప్రభుత్వ పాఠశాలలో కొరవడిన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్య చూపెట్టాలని విద్యకు అధిక నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు పి.శ్రీనివాసులు డి.రాధాకృష్ణ ఎం.బాలేశ్వర్, యం. కుర్మయ్య, యం.శరత్ ,డి.వెంకటేష్ డి.మురళి తో పాటు మాజీ సర్పంచ్ పి.గంగిరెడ్డి పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే



కుండీలలో నీళ్లు పారపోస్తున్న మున్సిపల్ సిబ్బంది

**పెబ్బేరు, మే 30 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 1వ వార్డ్ నుండి 12 వార్డులలో శుక్రవారం రోజు వైద్య సిబ్బంది, పట్టణ మున్సిపల్ సిబ్బందిచే ఫ్రైడే డ్రైడే గురించి అవగాహన కల్పించారు. పట్టణ ప్రజలు వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిశుక్రవారం రోజు ఇంటిముందర, ఇంటి పైకప్పున ఉన్న ప్లాస్టిక్ కంటైనర్స్, పగిలిపోయిన కుండలు, పూల కుండిలు, ఎయిర్ కూలర్లు, సిమెంట్ ట్యాంకులలో, పాత టైర్లులో నీళ్ల నిలవకుండా చూసుకోవా లని, అలాగే ప్రజలకు కరపత్రాలు అందజేశారు. మండల వైద్యాధికారి డా. ప్రవళిక, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, పెబ్బేరు మండలం పరిధిలోని వివిధ గ్రామలలో ఆశ కార్యకర్తలు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ యోగేష్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఏఎన్ఎంలు వెంకటమ్మ, జయశ్రీ, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ వార్డు ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట



కుంభాభిషేక పూజలో పాల్గొన్న భక్తులు

**చిన్న చింతకుంట, మే 30 ప్రభాతవార్త :** మండలంలోని మద్దూరు గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామంలో శ్రీ మైసమ్మ, లక్ష్మమ్మ దేవత విగ్రహాలను ఊరేగింపు నిర్వహించారు. గురువారం వేద పండితులచే చండీయాగం, నవగ్రహ ఆరాధన, అభిషేకం, హోమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం మిథున లగ్నంలో యంత్ర స్థాపన (ప్రాణ ప్రతిష్ట) హోమం, పునర్వసు నక్షత్ర శుభ పుష్కరాంతం శుభముహూర్తంలో శ్రీ మైసమ్మ, లక్ష్మమ్మ దేవత విగ్రహాలను ప్రతిష్ట ను వేద పండితులు శాస్త్రక్తంగా నిర్వహించారు. అమ్మవార్ల దేవాలయం ముందు కుంభాభిషేకం పూజలో గ్రామ మాజీ సర్పంచ్ అంజనమ్మ బాల వర్ధన్, దామోదర్ యాదవ్ దంపతులు, డీలర్ రాజు దంపతుల తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం నుంచి సోమవారం వరకు శ్రీ మైసమ్మ, లక్ష్మమ్మ దేవతల ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## నేడు జరిగే టీజేఎఫ్ రజతోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

**మాగనూర్, మే 30 ప్రభాతవార్త :** ఈనెల 31వ తేదీ శనివారం హైదరాబాద్ జలవిహార్‌లో జరగనున్న తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25వ వసంతాల సంబురాలకు సంబంధించిన గోడ పోస్టర్‌ను మాగనూరు తహసిల్దార్ సురేష్ కుమార్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగనూరు మండలంలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు జర్నలిస్టు సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడతామని పేర్కొన్నారు. నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ప్రాముఖ్యమని అన్నారు. ప్రతి సమస్యను కళ్లకు కట్టినట్టు వెలికితీసి ఆ సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టులకు నా అభినందనలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల జర్నలిస్టులు రాము, చంద్రశేఖర్ ,శివకుమార్, రాజు, శ్రీనివాస్ ,తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పట్టాలు అందజేసిన రాష్ట్ర చైర్మన్



విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి

**ఆత్మకూర్ మే 30, ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని సరస్వతి విశ్వ విద్యా మందిరంలో గత మూడు రోజులుగా స్వామి వివేకానంద యువజన సంఘం మరియు వాగ్దేవి జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చారు. శుక్రవారం రోజు ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ కొత్తకోట సితా దయాకర్ రెడ్డి హాజరై విద్యార్థినీ విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో విద్యతోపాటుగా కంప్యూటర్లో నైపుణ్యం సాధిస్తాయని భవిష్యత్తులో హాయిగా జీవించేందుకు అవకాశాలు ఉన్నాయని లేనిపక్షంలో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. వివేకానంద స్వామి యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి కంప్యూటర్ శిక్షణ ఒక ఆత్మకూరు పట్టణానికి కాకుండా జిల్లా వ్యాపితంగా విస్తరింపజేసేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్వామి సేవాసమితి అధ్యక్షులు బాలు, వాగ్దేవి, జూనియర్ కళాశాల బృందం, ఆత్మకూరు పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా

# రోడ్ సైడ్ అంగళ్ళు

**వార్త కథనంపై స్పందించి రోడ్డు మీద ఉన్న దుకాణాలను తీసివేయించిన మున్సిపల్ అధికారులు**

**అధికారుల ఆదేశాలు భేఖాతరు చేసి ఖాళీ చేయించిన రాజకీయ నాయకుల అండతో**

**యధావిధిగా కొనసాగుతున్న దుకాణాలు**



రోడ్డు పక్కన ఉన్న పండ్ల దుకాణంను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది



మరుసటి రోజు యధావిధిగా షాప్ నిర్వహించిన వ్యాపారి

**గద్వాల టౌన్, మే 30, ప్రభాతవార్త:** గత నెల 29న మంగళవారం గద్వాల పట్టణంలో కొత్త హౌసింగ్ బోర్డు చౌరస్తా సమీపంలో జరిగినటువంటి ఘోర రోడ్డు ప్రమాదాలు పట్టణంలో మరల పునరావృత్తం కావద్దని రోడ్ పక్కన ఉన్నటువంటి దుకాణాలపై చర్యలు తీసుకోవాలని వ్రాసిన వార్త కథనంపై మున్సిపల్ అదికారులు స్పందించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండీ రెండవ రైల్వే గేట్, బసవన్న చౌరస్తాకు వెళ్ళే దారిలో రోడ్డుకు పక్కనే నిర్వహించిన ఓ పండ్ల దుకాణం పై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని దుకాణం రోడ్డుకు పక్కనే పెట్టినందున రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఇది ఇలాగే కొనసాగితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, రెండు రోజులలో షాప్ ను తొలగించాలని దుకాణ యజమానికి ఆదేశించారు. రెండు రోజుల తర్వాత కూడా ఆ వ్యాపారి తొలిగించకపోవడంతో మరుసటి మూడో రోజున మున్సిపల్ సిబ్బంది వెళ్ళి షాప్ ను తొలిగించేందుకు చర్యలు చేపట్టారు. కొంత సమానులను ట్రాక్టర్ లో తరలించి ఈ స్థలం మొత్తం ఖాళీ చేయాలని వ్యాపారిని హెచ్చరించారు. వెంటనే ఆ వ్యాపారి స్థానిక రాజకీయ లీడర్లతో మున్సిపల్ అధికారులకు ఫోన్ చేయించి హుకుం జారి చేయించాడు. రాజకీయ నాయకుల అండదండలతో అదికారుల ఆదేశాలను బేఖాతర్ చేసి అదే స్థలంలో ఎదెక్షగా వ్యాపారం కొనసాగిస్తున్నాడు. రాకపోకలకు అంతరాయంగా వున్న రోడ్ సైడ్ షాప్ లను తొలగించి ప్రజల రాకపోకలకు అనుకూల సౌకర్యాలు కల్పించాల్సిన రాజకీయ నాయకులే పబ్లిక్ స్థలంలో రాకపోకలకు అంతరాయంగా రోడ్డు పక్కనే షాప్ పెట్టిన వ్యాపారికి ఒత్తాసు పలకడం పట్ల ఆ ప్రాంత వాసులు మండిపడుతున్నారు. రోడ్డు పక్కన పండ్ల షాప్ వున్నందున కొనుగోలు దారులు రోడ్డుపై వాహనాలు ఆపి షాప్ దగ్గర గుమ్మి గూడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ చౌరస్తా నుండీ రెండవ రైల్వే గేట్ కు వెళ్ళే దారి చాల రద్దీగా వుంటుందనీ, రైల్వే గేట్ పడ్డప్పుడు ఒక్కో సారి గేట్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ అవుతుందని, అప్పుడు అటుగా ప్రయాణించే బారి వాహనాలకు, ద్వి చక్ర వాహనాలకు, బాటసారులకు తీవ్ర ఇంబందులు కలుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇరుకుగా వున్న రోడ్డులో స్పీడ్ గా వచ్చే వాహనాలు అదుపు తప్పితే ఘోర రోడ్డు ప్రమాదం జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. షాప్ యజమానికి జీవనాధారం కావాలంటే విశాలంగా వున్న రోడ్ సైడ్ స్థలాల్లో వ్యాపారం చేసుకోవాలీ కాని పబ్లిక్ స్థలంను ఆక్రమించి పబ్లిక్ కు అంతరాయం కలిగే విధంగా షాప్ లు నిర్వహిస్తే ఎలా అని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. 30 ఫీట్లుకు పైగా ఉండాల్సిన ప్రధాన దారి 20 ఫీట్లు కూడా లేదని, రోడ్ పక్కన షాప్ పెట్టడంతో రోడ్ చాల ఇరుకుగా వుందని, ఎదురు ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు తీవ్ర ఇంబందులు కలుగుతున్నాయని వ్యక్తం చేస్తున్నారు. ఆ రోడ్డులో అనుకొని ప్రమాదాలు జరగక ముందే ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పండ్ల దుకాణం ను తొలగించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. రాజకీయ నాయకులు సిఫారసులు చేస్తే పబ్లిక్ అవసరానికి అనుకూలంగా వుండాలి కానీ ఒక్కరి కోసం వంద మందికి ఇంబందులు కలిగించేలా ఉండరాదని సూచించారు. ఆ రహదారిలో రేపు జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే షాప్ ను తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి



మాట్లాడుతున్న మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ శివశంకర్

**నారాయణ పేట, మే 30 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పరిధిలోని పోలీసు వాహన డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి, వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని మోటార్ వాహనాల ఇన్స్‌పెక్టర్ (ఎంటిఓ) శివశంకర్ తెలిపారు. శుక్రవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని ఈ లెర్నింగ్ సెంటర్ ఎంటిఓ ఆర్ఎస్ఐ శివ శంకర్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ మోటార్ వాహన డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంటిఓ శివ శంకర్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ స్టేషన్లలో పెట్రోల్ కార్, ఎస్‌హెచ్ఓ దగ్గర విధులు నిర్వర్తించే వాహన డ్రైవర్లు రాత్రి సమయంలో వాహనాన్ని నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండాలని రాత్రి పెట్రోలింగ్ చేసే సమయంలో నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, ముందస్తు నేరాలు జరగకుండా చూడాలని సైరన్ వేసుకుంటూ పెట్రోలింగ్ నిర్వహించాలని తెలిపారు. వాహనాలకు ఏదైనా సమస్య వస్తే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వాహనాల మెకానిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించే సమయంలో అప్రమత్తంగా ఉండి తమకు కేటాయించిన వాహనాన్ని ప్రతిరోజు శుభ్రపరుస్తూ కండిషన్‌లో ఉంచుకోవాలని సమయానికి ఆయిల్ సర్వీసింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎమర్జెన్సీ సమయంలో పై అధికారులకు వాహనాన్ని అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. వాహనాన్ని నడిపించే సమయంలో ప్రతి ఒక్కరూ నీట్ టర్నవుట్ యూనిఫామ్ కలిగి ఉండాలని, డ్రైవింగ్ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండి సైన్ బోర్డ్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తుపదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని హెచ్చరించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న మోటార్ వాహనాల యొక్క మెకానిజంపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు మోటార్ వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు గురి కావద్దు: అదనపు కలెక్టర్



అధికారులతో చర్చిస్తున్న అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ

**గద్వాల, మే 30, ప్రభాతవార్త:** యువత గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారికి అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని తమఛాంబర్‌లో మాదకద్రవ్యాల నిర్మూలనకు నార్కోటెక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లాలో నిషేధించబడిన మత్తుపదార్థాల సరఫరా లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి జీవిత ఆరంభంలోనే పొగాకు, సిగరెట్, మత్తు పదార్థాల వలన బానిసత్వం కలుగకుండా, అవగాహనతో పాటు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల ప్రవర్తన, మనోవృత్తి పై విద్యాశాఖ, తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనిస్తూ, వారు చెడు అలవాట్ల వైపు మళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తుపదార్థాలను వినియోగిస్తున్న కొంతమంది యువకులను గుర్తించి వారికి కౌన్సి లింగ్ కూడా నిర్వహించామని డీఎస్పీ తెలిపారు. మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు విద్యాశాఖతో కలిసి కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి మొగలయ్య, డీ.డబ్ల్యు.సునంద , ఎఫ్.ఆర్.ఓ పర్వేజ్ అహ్మద్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, తదితరులుపాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణం**




సభ్యత్వ నమోదు కార్యక్రమ దృశ్యం

**కొల్లాపూర్, మే 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణం పిలుపునిచ్చారు. శుక్రవారం కొల్లాపూర్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా మహాసభల నిర్వహణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేసే ఏకైక సంఘం టిడబ్ల్యుజెఎఫ్ అని సంఘం ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలకు జర్నలిస్టులు మద్దతు ఇవ్వాలని సూచించారు. సభ్యత్వాలు పూర్తిచేసుకుని జిల్లా మహాసభ నిర్వహణకు కృషి చేయాలన్నారు. జిల్లాలో అర్హత గల జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రధానంగా కొల్లాపూర్‌లో జర్నలిస్ట్ కేటాయించిన ఇళ్లస్థలాల భూమిని త్వరలో పంపిణీ చేయాలని, ప్రెస్‌క్లబ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం త్వరలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రం, ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను, జాతీయ కౌన్సిల్ సభ్యులు భాస్కర్, సురేందర్, మద్దిలేటి కుర్మయ్య, నరేష్, సురేందర్, రాముడు, కార్తీక్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్

**గద్వాల, మే 30, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల వ్యాప్తి చందకొండ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఒ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధుల అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈసారి ముందస్తుగానే వర్షాలు కురుస్తుండటంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, ఫైలేరియా లాంటి వ్యాధులు ప్రబలకుండా అన్నిరకాల చర్యలు చేపట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి గ్రామంలో, మున్సిపల్ వార్డులో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. జూన్ 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న సందర్భంగా పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలలో పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం చేపట్టాలని, మంచినీటి ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్ ద్వారా శుభ్రపరచాలని, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి చెత్త కుప్పలను మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సిద్ధప్ప ,డీపీఓ నాగేంద్రం, మిషన్ భగీరథ ఇంట్రా ఈ.ఈ శ్రీధర్ రెడ్డి, డీ.బ్లు.ఓ సునంద, మత్స్య శాఖ అధికారి షకీల భాను, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత వైద్య అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ హయాంలో రైతులకు మంచి రోజులు



**మక్తల్, మే 30 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో దేశంలోని రైతులకు మంచి రోజులు వచ్చాయని బిజెపి మక్తల్ అసెంబ్లీ కన్వీనర్ కర్ని స్వామి, మాజీ ఎంపిటిసి జి. బలరాం రెడ్డి అన్నారు. మక్తల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అన్నారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులపై సబ్సిడీలను కొనసాగించడంతో పాటు త్వరలోనే అర్హత గల ప్రతి రైతుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నగదును ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు జయానంద్ రెడ్డి, నల్లె నరసప్ప, ప్రతాపరెడ్డి, కనకరాజు, వాకిటి మల్లేష్, దండు రాఘవేంద్ర, తిమ్మప్ప, కావలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన లచ్చిరాం నాయక్



పార్టీలో చేరిన లచ్చిరాంనాయక్

వెల్దండ, మే 30 ప్రభాతవార్త:వెల్దండ మండలంలోని కొత్త వాడ తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులు లచ్చిరాం నాయక్ కడ్తాలలో శుక్రవారం కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, మాజీ ఎంపీపీ జయ ప్రకాష్, గిరిజన నాయకులు నారాయణనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన సాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.

## వలంటీర్ల నియామకానికి దరఖాస్తులు

**గద్వాల, మే 30, ప్రభాతవార్త:** గద్వాల పట్టణం వందేమాతరం ఫౌండేషన్, భారత్ లెర్నింగ్ అకాడమీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 2025 2026 వందేమాతరం కార్యకర్తలుగా పనిచేయడానికి అర్హత గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ బాలకృష్ణ తెలిపారు. ఇంటర్ ఆపై అర్హత కలిగిన వారితో పాటు చదువుకుంటున్న విద్యార్థులు, ఉద్యోగస్తులు సైతం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంస్థ ట్రైనింగ్ అనంతరం అర్హత సాధించిన వారిని ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గలవారు ఫోన్ నెంబర్స్ వ్యక్తులను మోనిక 9449985907 రామేశ్వరి 6300949477 జహీర్ : 7793975904 వీళ్ళను సంప్రదించగలరని కోరారు.

## మొల్గర ఉల్పర మీదుగా రెండు బస్సులు నడిపించండి

**ఉప్పునుంతల, మే 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అచ్చంపేట డిపో అధికారులు ఉప్పునుంతల, మొల్గర ఉల్పర మీదుగా కల్వకుర్తి వరకు రెండు బస్సులు నడిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో నడిపించిన విధంగా బస్సులు నడిపిస్తే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగిపోతాయని, ఈ మధ్యన ఒకే బస్సు నడిపించడంతో హైదరాబాద్ నుంచి వచ్చి పోయే వారికి చాలా ఇబ్బంది ఏర్పడిందని అచ్చంపేట ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మరో బస్సును నడిపించాలని ఉప్పునుంతల, వంగూరు మండల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలకు నిత్యం హైదరాబాద్ నుంచి కల్వకుర్తి మీదుగా వచ్చేవారని ఆర్టీసీ అధికారులు ఒకే బస్సు నడిపిస్తుండడంతో చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అచ్చంపేట డిపో మేనేజర్ ప్రత్యేక దృష్టి సారించి రెండో బస్సును ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు కోరుతున్నారు.

## కలెక్టర్‌కు అభినందనలు



నీటిని తొలగిస్తున్న మునిసిపల్ సిబ్బంది

**గద్వాల, మే30, ప్రభాతవార్త:** గత రెండురోజులుగా కురిసిన వర్షాల కారణంగా ఇండోర్ స్టేడియం నందు నీరు నిలిచిపోయినది. నీటి తొలగింపు చేయుటకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వగా తక్షణమే మున్సిపాలిటీ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారని క్రిడాకారులు తెలిపారు. జిల్లాకలెక్టర్‌కి అడిషనల్ కలెక్టర్‌కి, మునిసిపల్ కమిషనర్‌కి, తొలగింపు చర్యలో పాల్గొన్న సిబ్బందికి ఇండోర్ స్టేడియయ్ వాకర్స్ సంగం నాయకులు ప్రభాకర్, ఆర్.మోహన్, హన్మంతు తదితరులు ధన్యవాదములు తెలిపారు.

## ప్రభుత్వ బడులను

# కాపాడుకుందాం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

యుటిఎఫ్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకి పడిపోతుందన్నారు. దానికి కారణం ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇవ్వడం ప్రభుత్వ పాఠశాలలు అంటే సౌకర్యాలు కల్పించక నిర్లక్ష్యం చేయడమే అన్నారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం బడిబాటను ముందుగానే ఏర్పాటు చేసి పాఠశాలల్లో సౌకర్యాలను కూడా అందించే ప్రయత్నం చేయడం అభినందనీయం అన్నారు. ఖాళీగా ఉన్న హెడ్మాస్టర్ పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతము చేయడం కోసం జూన్ 6 నుండి ప్రభుత్వం నిర్వహించబోయే బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వ యంత్రాంగం అంత పాల్గొని జయప్రదం చేయడానికి ప్రయత్నం చేయాలని కోరారు. జిల్లా కేంద్రం నుండి రెండు జీప్ జాతాలను ప్రారంభించి జిల్లా వ్యాప్తంగా ఉన్న భూత్పూర్ మూసాపేట్ అడ్డాకల్, కౌకుంట్ల, సిసిగుంట దేవరకద్ర ఒక బృందం, మరో జీపుజాతా కోయిలకొండ, హన్వాడ మహమ్మదాబాద్ మండలాల మీదుగా వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒక జీప్‌జాత బృందానికి జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్ నాయకత్వం వహించగా మరో జీప్‌జాతా బృందానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్.కిష్టయ్య, జిల్లా నాయకులు వి.భాస్కర్, హేమంత్ కుమార్, అజయ్, జయంతి, శంకర్ నాయక్, చిన్నయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ మృత్యంతర శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ఈ ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు.

## జాతీయ రహదారిపై

# ఘోర ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ఇండికేషన్ ఇవ్వకుండా రోడ్డుపై నిలిపివేయడంతో అదే సమయంలో కారు ముందు వాహనాలు వెళుతుండగా కారు లారీ దగ్గరకు వచ్చేసరికి లారీ కనిపించకపోవడంతో లారీ వెనుక కారు ఢీకొనడంతో కారు ముందు కూర్చున్న శ్రావణికి తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందగా కారు వెనక కూర్చున్న కూతుళ్లు సాయి చైత్ర, లక్ష్మి సహస్రలకు గాయాలు తగిలాయని తనకు కూడా గాయాలు తగిలినట్లు కారు యజమాని వెంకట బాబ్జి తెలిపారు. గాయాలు తగిలిన కూతుళ్లను జాతీయ రహదారి గుండా అంబులెన్స్‌లో చికిత్స కోసం కర్నూలులోని ఓమ్ని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 9 గం.ల సమయంలో చిన్న కూతురు సాయి చైత్ర మృతి చెందినట్లు ఫిర్యాదు దారుడు వెంకట బాబ్జి తెలిపారని ఎస్సై వివరించారు. అలాగే లక్ష్మి సహస్ర చికిత్స పొందుతున్నారని ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా రోడ్డుపై నిలిపి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపించాలని కారు యజమాని వెంకట బాబ్జి ఫిర్యాదు చేసినట్లు ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ప్రమాదం కారణంగా రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులకు గురి కాకుండా క్రేన్ సహాయంతో పోలీసుల ఆధ్వర్యంలో కారును పక్కకు తీశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వీపనగండ్ల, మే 30, ప్రభాతవార్త;** వీపనగండ్ల మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధిదారులకు వచ్చినటువంటి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి బాబు పంపిణీ చేశారు శుక్రవారం నాడు ఆయన వీపనగండ్ల మండల కేంద్రంలో మత్స్య శాఖకు చెందిన శివ అనే ఆ పార్టీ కార్యకర్త వివాహ సందర్భంగా ఆయన హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు అదే సందర్భంగా వీపనగండ్ల గ్రామంలోని పలువురి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం వచ్చినటువంటి వారికి చెక్కులు అరుణ్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ్ బాబుకు మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు ఏవైతే ఉన్నావో వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరించడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదాల వీరయ్య యాదవ్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, సగణమని వెంకటేష్ ,అలియాస్ వై ఎస్ తో పాటు మునిగొండ గోపి, భరత్ రెడ్డి, మహేష్ నాయుడు, శివ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు పాము రాజశేఖర్ ,రత్నగిరి ఫౌండేషన కు చెందిన ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న నాయకులు

## పెద్దమ్మ గుడి నిర్మాణానికి విరివిగా విరాళాలు

**ఆత్మకూర్ మే 30,ప్రభాతవార్త;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో గ్రామ దేవతలతో పాటుగా పెద్దమ్మ గుడి నిర్మాణం చేపట్టేందుకుగాను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు తెలివిగా విరాళాలను అందజేశారు. శుక్రవారం రోజు ఆత్మకూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మూడు లక్షల రూపాయలు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చంద్రశేఖర్ రెండు లక్షల 50 వేల రూపాయలు రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో 1,10,000 తదితర విరాళాలతో పాటుగా పలువురు తమ శక్తి మేరకు పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్ కు విరాళాలను అందజేశారు వచ్చే నెల మూడవ తేదీ నుండి ప్రారంభం కానున్న గ్రామదేవతల గుడుల పునర్నిర్మాణంతో పాటుగా బుద్రాతి పండుగకు సంబంధించి పట్టణానికి చెందిన పలువర ప్రముఖులు విరివిగా విరాళాలు అందజేయడం పట్ల శ్రీధర్ గౌడ్ హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దేవతల ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు యాదగిరి శెట్టి, మణి వర్ధన్ రెడ్డి ,నాగేష్ ,పుల్లరి గణేష్, తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా

# నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి క్రైమ్, మే 30 ప్రభాతవార్త :** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ వేడుకలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు జరుగు తాయని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను సూచించారు. వేదిక, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖ చేయాలని సూచించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు చేయా ల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



అవతరణ దినోత్సవ వేడుకల పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి

**ఉప్పునుంతల, మే 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక బాలుర పాఠశాల ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ముందస్తు ప్రొ॥ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ఉప్పునుంతల మర్రి పల్లి మార్గంలో ప్రాథమిక బాలుర పాఠశాల హెచ్‌ఎం ఎం శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ మన ఊరి బడి పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పిద్దామని తల్లిదండ్రులు ముందుకు రావాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నేడు అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రభుత్వం కల్పించిన పదోన్నతుల ద్వారా పాఠశాలల్లో అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు ఉన్నారని, ఉపాధ్యాయుల కొరత ఎక్కడ లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా ప్రాథమిక స్థాయి నుంచే ఇంగ్లీషు లాంగ్వేజ్ స్కిల్స్‌ను ఇంగ్లీష్ ల్యాబ్ ద్వారా అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గురుకుల పాఠశాలల ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ విద్య, డిజిటల్ తరగతులు వంటి వినూత్న పద్ధతుల్లో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఆహ్లాదకరమైన విద్యను బోధిస్తున్నామని తెలిపారు. విషయ నిపుణులైన, సుదీర్ఘ అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పిటిఎం సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు, కాంప్లెక్స్ హెచ్‌ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, ఎంఇఓ చంద్రశేఖర్, బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్యాంసుందర్ గౌడ్, శ్రీనివాసులు, వెంకటేష్, సంగీత, చందన, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ బొల్లె లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి పాత్కుల సైదమ్మ రామచంద్రయ్య, చింతగాళ సుధాకర్, కురుమయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరు శ్రీనివాసులు, స్థానికులు ఆలూరు వెంకటేశు, బొల్లె పర్వతాలు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పునుంతలలో జరిగిన పిటిఎం సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్ రెడ్డి

# జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించాలి

**గద్వాల,మే 30,ప్రభాతవార్త:** జూన్ 3 నుండి 20 వరకు జరిగే భూ భారతి సదస్సులను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో భూ భారతి రెవెన్యూ సదస్సుల పై తహశీల్దార్లు, డి.టి లు,ఆర్.ఐ.లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.కొత్త చట్టం ద్వారా రిజిస్ట్రేషన్,మ్యుటేషన్, నిషేధిత భూములు,ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, వారసత్వ భూములు,సాదా బైనామాలు, ఓ.ఆర్.సి వంటి సేవలు సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఇటిక్యాల మండలంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టుగా విజయవంతంగా నిర్వహించి,దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. జూన్ 3 నుండి 20 వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భూ భారతి కార్యక్రమంలో పాల్గొనే అధికారులందరికి చట్టాలు, నిబంధనలు,షెడ్యూల్ విషయాలలో పూర్తి అవగాహన ఉండాలన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తహసీల్దార్లు గ్రామాల వారిగా షెడ్యూల్ రూపొందించి పంపాలని ఆదేశించారు. జూన్ 3 నుంచి జరిగే రెవెన్యూ సదస్సుకు మండలం నుండి రెండు బృందాలు ఏర్పాటు చేసుకొని రోజుకో ఒక గ్రామాన్ని సందర్శించి,ఉదయం నుండి సాయంత్రం వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు.గ్రామంలోనే ఉండి ప్రజల భూ సంబంధిత సమస్యలు,ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.అసైన్డ్ భూములు ఉన్నచో,వాటిని గుర్తించి తక్షణమే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటిని సి.సి.ఎల్.ఏ కు పంపిస్తామని తెలిపారు.జూన్ 20 వరకు దరఖాస్తులు స్వీకరించి,ఆగస్టు 14కు ముందుగా అన్ని దరఖాస్తులు పరిష్కరించబడాలని సూచించారు.గ్రామంలో సదస్సు జరగబోయే తేదీని ఒక రోజు ముందు ప్రజలకు తెలియజేయాలని,దరఖాస్తు పత్రాలు కూడా ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయ్యాక,వచ్చిన దరఖాస్తులను డేటాఎంట్రీ ఆపరేటర్ ద్వారా డిజిటల్ రూపంలో నమోదు చేయాలని సూచించారు.ప్రతి రోజు సదస్సు పూర్తయిన అనంతరం, బృందాలు జరిపిన వివరాలు మరియు స్పందనలపై పూర్తి నివేదిక జిల్లా కేంద్రానికి అందించాల్సి ఉంటుందని తెలిపాటు.భూ భారతి చట్టంతో తహసీల్దార్ స్థాయి నుంచే అప్పీల్‌కి అవకాశం ఉండటం వల్ల భూ సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ భూ సమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పలువురి అనుమానాలు,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి నారాయణ,ఆర్డీఓ శ్రీనివాసరావు,తాసీల్దార్లు,డిటిలు, ఆర్.ఐ. లు తదితరులు పాల్గొన్నారు.






సమీక్ష సమావేశంలో మాట్లాడు తున్న కలెక్టర్ సంతోష్, పాల్గొన్న అధికారులు

# మండలంలో విద్యుత్ సరఫరా పట్ల ఎమ్మెల్యే దృష్టి సారించాలి

**ఉప్పునుంతల, మే 30 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తూ, విద్యుత్తు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఉప్పునుంతల మండలంలో సరఫరా అవుతున్న విద్యుత్ పట్ల అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ దృష్టి సారించాలని మండల ప్రజలు ఏకరువు పెట్టుకుంటున్నారు. గతంలో పనిచేసిన విద్యుత్ అధికారులు కిందిస్థాయి సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఆటంకం కలగకుండా చూసే వారని, ప్రస్తుతం విద్యుత్ ఎఇ, కింది స్థాయి సిబ్బంది సమన్వయం లోపించడంతో మండలంలో విద్యుత్ సరఫరా పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గంటల తరబడి విద్యుత్ కోత విధించడం పట్ల మండల ప్రజలు విసుగు చెందుతున్నారు. ఎందుకు కరెంటు పోతుంది అని వినియోగదారులు ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఇన్ కమింగ్, ఎల్ సి తీసుకున్నారని క్షేత్రస్థాయిలో చూడకుండా సుదూర ప్రాంతం నుంచి సమాధానాలు చెప్తున్నారు. దీంతో అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక దృష్టి సారించి ఉప్పునుంతల మండల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి నిత్యం కరెంటు కోత ఎంతసేపు విధిస్తున్నారని, రోజువారి నివేదిక తీసుకొని విచారణ జరిపితే అసలు సంగతి బయటపడుతుందని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు. వర్షం పడితే కరెంటు పోతుంది కదా అని ప్రజలు గమనిస్తున్నప్పటికీ, వర్షం కురిసిన అంతసేపు కరెంటు సరఫరా ఉంటుంది. వర్షం తగ్గిన వెంటనే గంటల తరబడి కరెంటు కోత విధిస్తున్నారు. కరెంటు సరఫరా ఏమైందని ప్రశ్నిస్తే ఎల్సీలు తీసుకున్నారని సమాధానం తప్ప మరొకటి లేదని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ గతంలో పనిచేసిన విద్యుత్ అధికారుల కన్నా ప్రస్తుతం పని చేస్తున్న విద్యుత్ సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంతో పని చేస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరా పట్ల ఏ గ్రామానికి వెళ్లి విచారించిన అదే గోడు వెల్లబోసుకుంటున్నారు. సత్వరమే అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని మండలంలో విద్యుత్ అధికారుల పని తీరుపట్ల చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రైవేట్ బడి వద్దు .. ప్రభుత్వ బడి ముద్దు

**మహ్మదాబాద్, మే 30 ప్రభాతవార్త :** మహ్మదాబాద్ మండల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను కచ్చితంగా ప్రభుత్వ బడిలోనే చేర్చాలని అన్నారు. అలాగే ఈ రోజుల్లో కార్పొరేట్ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించే స్తోమత లేక ఎంతోమంది పిల్లల చదువుల కోసం ముంబై, పూణే వలస వెళ్లి లక్షలు ఖర్చుపెట్టి ప్రైవేట్ బడులల్లో చదివిపిస్తున్నారు. కానీ ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం మాత్రం పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం లేదు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన వారిని ఎంతో కొంత జీతం ఇచ్చి ఉపాధ్యాయులుగా నియమించుకొని కాలం వెళ్ళదీస్తున్నారు. ప్రైవేట్ బడుల యజమానులు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించకుండా పాఠశాలలను వ్యాపారంగా మలుచుకుంటున్నారు. ఈ రోజుల్లో ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడులలో విద్యను అందిస్తున్నారు. పిల్లల ఉత్తీర్ణత ప్రతిభను గమనిస్తే ప్రైవేట్ బడులకు దీటుగా ప్రభుత్వ బడి విద్యార్థులే ఆటల్లో గాని, చదువులో గాని ఎక్కువ ఉత్తీర్ణత సాధిస్తున్నారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల చదువు విషయంలో లక్షల లక్షలు అప్పులు చేసి ప్రవేట్ పాఠశాల యజమానులకు ఎందుకిస్తున్నారు. ఒక్కసారి ప్రభుత్వ బడి పిల్లల ప్రతిభను ప్రవేట్ బడి పిల్లల ప్రతిభను ఒకసారి గమనించండి ప్రభుత్వ బడిలో చదువుతున్నటువంటి పిల్లల తెలివి గురించి మీకు కచ్చితంగా అర్థమవుతుంది. ఇప్పటివరకు మీరు మోసపోయింది చాలు ఇప్పటినుండి అయినా మీ పిల్లలను ప్రైవేటు పాఠశాల నుండి తీసుకువచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి అన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార జత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సీనియర్ నాయకులు ఎన్ కిష్టయ్య, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్, జిల్లా కార్యదర్శి భాస్కర్, గండీడ్ మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్, మహమ్మదాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సాయి, కార్యదర్శి ఏ.కురుమయ్య, కె. దస్తయ్య, డి.గౌరమ్మ మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ శ్యామల, మహిళా కార్యదర్శి జి, లాలయ్య, కార్యదర్శి కె. దసయ్య మండల కార్యదర్శి వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎం సత్యనారాయణ, వికారాబాద్ జిల్లా కార్యదర్శి ఎండి సలీం, బి. గోపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు

## రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యేలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి

**మహబూబ్‌నగర్ మే 30 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ పట్టణంలో కొలువైన రేణుకా ఎల్లమ్మను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేలకు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంక టేష్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఎల్ఓసి కాపీ అందజేసిన ఎమ్మెల్యే



ఎల్ఓసి కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, మే 30 ప్రభాతవార్త :** దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండలం రేకులం పల్లి గ్రామానికి చెందిన బి. రాములు వైద్యం నిమిత్తం నిమ్స్ ఆస్పత్రికి శుక్రవారం నాడు సీఎం సహాయ నిధి ద్వారా రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు అందజేసిన ఎమ్మెల్యే జి. మధు సూధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు

**గద్వాల , మే 30,ప్రభాత వార్త:** నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ 100 కాల్స్ కు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు గద్వాల్ రూరల్ ఎస్సై కి సూచించారు. శుక్రవారం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ ను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పోలీస్ యంత్రాంగం తగిన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండాలని, కర్ణాటక నుండీ కృష్ణ నదికి వరద వస్తున్నందున నది తీర గ్రామ ప్రజలను నదిలోకి వెళ్లకుండా అప్రమత్తం చెయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూఢ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు

